ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 26.07.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. 25వ కార్గిల్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తదితరులు కార్గిల్ వీరులకు ఘనంగా నివాళులర్పించారు.
2. ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది నిన్న కాశ్మీర్ లోయలోని నియంత్రణ రేఖ వెంబడి ఉన్న కీలక ప్రాంతాలను సందర్శించి సాయుధ బలగాల సంసిద్ధతను సమీక్షించారు.
3. మైసూర్ పట్టణ అభివృద్ధి సంస్థ ముడా ఆరోపించిన కుంభకోణంపై కర్ణాటక ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కర్ణాటక బీజేపీ ఎంపీలు ఈ రోజు పార్లమెంట్ లో నిరసన తెలిపారు.
4. ఒలింపిక్స్ 2024 శతాబ్ది వేడుకలు ఈ రోజు పారిస్ లోని సెయిన్ నది ఒడ్డున ఘనంగా జరుగుతాయి.

---------------------

**PM- KARGIL**

25వ కార్గిల్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమం ఎక్స వేదికగా

సైనికుల పరాక్రమాన్ని అభినందించారు. దేశ రక్షణకు జరిగిన కార్గిల్ యుద్ధంలో ప్రాణ త్యాగం చేసిన సైనికులను స్మరించుకున్నారు. వారు ఆనాడు చేసిన త్యాగం, పరాక్రమాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తి దాయకమని రాష్ట్రపతి అన్నారు. ఈ రోజు 25వ కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్ యుద్ధ స్మారకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందర్శించి విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసిన వీర సైనికులకు నివాళులర్పించారు. ఈ రోజు ప్రతి భారతీయుడికి చాలా ప్రత్యేకమైన, దేశాన్ని రక్షించే వారందరికీ నివాళులు అర్పించే రోజు అని ప్రధానమంత్రి మోదీ ఒక సామాజిక మాద్యమ పోస్టు లో పేర్కొన్నారు. షింకున్ లా టన్నెల్ ప్రాజెక్ట్ పనులు కూడా మోదీ ప్రారంభించారు. ఈ 4.1 కిలోమీటర్ల పొడవైన జంట ట్యూబ్ టన్నెల్ నిము-పాడుమ్-దర్చా రోడ్‌లో దాదాపు పదిహేను వేల 800 అడుగుల ఎత్తులో లేహ్‌కు అనుసందానం చేస్తూ నిర్మిస్తారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఇదే ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన సొరంగం అవుతుంది. 25 సంవత్సరాల క్రితం మన దేశ భుబాగాన్ని రక్షించడానికి జరిగిన కార్గిల్ యుద్ధంలో విరోచితంగా పోరాడి అమరులైన వారికి రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ నివాళులర్పించారు. లడాక్ లోని  కార్గిల్ మంచు పర్వతాలపై దాదాపు 3 నెలలు సుదీర్ఘ పోరాటం తర్వాత ఆపరేషన్ విజయ్ సమర్థవంతంగా విజయాన్ని సాధించిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో భారత్ విజయం సాధించిన గుర్తుగా కార్గిల్ విజయ్ దివస్ ను ఈ రోజు జరుపుకుంటున్నారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అమరవీరులకు నివాళులర్పించారు. న్యూ ఢిల్లీలో ఈ రోజు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో భారత దేశ రక్షణ రంగం సాధికారత

సాధిస్తోందని అన్నారు. 70 శాతం రక్షణ పరికరాలు మన దేశంలోనే ఉత్పత్తి అవుతున్నాయని, 80 దేశాలకు మన దేశం నుండే ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు.

**NSD**

-------------------------

**J&K-ARMY CHIEF**

ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది నిన్న కాశ్మీర్ లోయలోని నియంత్రణ రేఖ వెంబడి ఉన్న కీలక ప్రాంతాలను సందర్శించి, చొరబాటు నిరోధక, తీవ్రవాద వ్యతిరేక కార్యకలాపాలలో పాలుపంచుకుంటున్న సాయుధ బలగాల సంసిద్ధతను సమీక్షించారు. ఆర్మీ చీఫ్ ద్వివేది శ్రీనగర్ చేరుకుని జమ్ముకాశ్మీర్ లెఫ్టి నెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సినార్ కాప్స్ కమాండర్ ఇతర అధికారులతో కలిసి తీవ్రవాద వ్యతిరేక పోరాటంలో ఆసువులు బాసిన నాయక్ దిలావర్ ఖాన్ కు నివాళులర్పించారు. అనంతరం ఆర్మీ చీఫ్ కార్గిల్ విజయ్ దివస్ రజోత్సవ వేడుకల్లో  పాల్గొనడానికి కార్గిల్చేరుకుని అమరులకు నివాళులర్పించారు.

**NSD**

------------------------

**CM**

రానున్న  90రోజుల్లో మరో 30వేల ఉద్యోగాలను భర్తీ చేయబోతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. అధికారంలోకి వచ్చి ఏడాది తిరగకముందే 60వేలకు పైగా ఉద్యోగాలు భర్తి చేసి నిరుద్యోగుల్లో విశ్వాసం కల్పిస్తున్నామని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసేందుకు నిర్ధిష్ట కార్యాచరణ ప్రకటించబోతున్నామని పేర్కొన్నారు. ఫైర్‌మెన్

పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ యువత ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. నిరుద్యోగులు, విద్యార్థుర్థుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విద్యా, ఉపాధి,సాగునీటి రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇస్తుందన్నారు.

**shankar**

--------------------------

**PAR-DEMO-BJP**

మైసూర్ పట్టణ అభివృద్ధి సంస్థ ముడా ఆరోపించిన కుంభకోణంపై కర్ణాటక ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని కర్ణాటక బీజేపీ ఎంపీలు ఈ రోజు పార్లమెంట్ లో నిరసన తెలిపారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈ రోజు ముడా కుంభకోణంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జోషి మీడియాతో మాట్లాడుతూ నేరుగా ముఖ్యమంత్రి ప్రమేయం ఉందని కేసును సీబీఐకి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు.

**NSD**

-----------------------------

**MAHARASHTRA RAIN**

గత కొద్ది రోజులుగా ఎడితెరపి లేకుండా కురిసిన వర్షాలు తగ్గు ముఖం పట్టడంతో ముంబై ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలు ఈ రోజు నుండి తెరుచుకున్నాయి. అయితే విద్యా సంస్థల యాజమాన్యాల నుండి వచ్చే అధికారిక సమాచారం

మేరకు తల్లిదండ్రులు పిల్లల్ని పంపించాలని ముంబై మున్సిపల్ కార్పొరేషన్ విజ్ఞప్తి చేసింది. మరోవైపు మహారాష్ట్రలో కొన్ని ప్రాంతాల్లో ఇంకా వర్షాలు కురుస్తునే ఉన్నాయి. పూణె, రత్నగిరి, గచ్చిరోలి, చంద్రాపూర్, లాతర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పూణె పరిసర ప్రాంతాల్లో వర్షం కారణంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలిగింది. సతార, కోయినా ప్రాంతంలో నిరంతరంగా వర్షం పడుతుంది. అధిక వర్షపాతం  కారణంగా మహ బలేశ్వంలోని పర్యాటక ప్రదేసాలను మూసివేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ జిల్లాల్లో పంట పొలాలు నీట మునిగాయి. కొల్లాపూర్ లో పంచగంగా నది, జగ్ పుడి నది నీటిమట్టం భారీగా పెరిగింది. దీంతో సూరత్, భూసావల్ మార్గంలోని రైళ్లను రద్దు చేశారు.

**NSD**

-------------------------

**SL-PREZ ELECTIONS**

శ్రీలంకలో అధ్యక్ష ఎన్నికలు సెప్టెంబర్ 21న జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను జారీ చేసింది. ఈ సంవత్సరం ప్రారంభంలో ఎన్నికల సంఘం సెప్టెంబర్ 17  అక్టోబర్ 16 మధ్యలో ఎన్నికలు జరుగుతాయని ఒక ప్రకటనలో తెలిపింది. శ్రీలంకలో గత అధ్యక్ష ఎన్నికలు 2018ల జరిగాయి. గోటబయ రాజపక్స 5 లక్షల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. గోటబయ రాజపక్స 2022లో ఆర్థిక, రాజకీయ సంక్షోభం కారణంగా రాజీనామా చేసిన తర్వాత పార్లమెంట్ రాణిల్ విక్రమసిన్హా ను నవంబర్ 17న ముగియనున్న మిగిలిన పదవి కాలానికి అధ్యక్షుడిగా ఎన్నుకుంది.

**NSD**

-------------------------

## REV. BJP-NEW STATE CHIEFS

భారతీయ జనతా పార్టీ - బీహార్, రాజస్థాన్‌లకు కొత్త అధ్యక్షులను నియమించింది. బీహార్ రాష్ట్ర శాసన మండలి సభ్యుడు దిలీప్ జైస్వాల్ ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి స్థానంలో బీహార్ రాష్ట్ర విభాగానికి కొత్త అద్యక్షులుగా నియమితులయ్యారు. రాజస్థాన్ బీజేపీ కొత్త అధ్యక్షుడిగా రాజ్యసభ సభ్యుడు మదన్ రాథోడ్ - CP జోషి స్థానంలో నియమితులయ్యారు. బీజేపీ - ఆరు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్ లను కూడా నియమించింది. వారిలో అస్సాంకు హరీష్ ద్వివేది, చండీగఢ్‌కు ఎంపీ అతుల్ గార్గ్, లక్షద్వీప్, తమిళనాడుకు అరవింద్ మీనన్, రాజస్థాన్‌కు రాధా మోహన్ దాస్ అగర్వాల్, త్రిపురకు డాక్టర్ రాజ్‌దీప్ రాయ్ ఉన్నారు. విజయ రహత్కర్ రాజస్థాన్‌కు కో-ఇన్‌చార్జ్ గా వ్యవహరిస్తుండగా, తమిళనాడు కో-ఇన్‌చార్జ్ గా సుధాకర్ రెడి నియమించారు.

**NSD**

------------------------------

## ADD OLYMPICS

పారిస్ ఒలింపిక్స్ 2024 ప్రారంభోత్సవ వేడుకలు ఈ రోజు సెయిన్ నది ఒడ్డున ఘనంగా జరుగుతాయి. 1924 ఒలింపిక్ క్రీడలు ప్రారంభమైన సంవత్సరం కనుక పారిస్ ఒలింపిక్ క్రీడలు శతాబ్ది వేడుకలను జరుపుకోవడం విశేషం. లండన్ తర్వాత మూడు సార్లు ఒలింపిక్ క్రీడలకు ఆథిత్యం ఇస్తున్న దేశం పారిస్ అవ్వడం అందులోను శాతాబ్ది వేడుకలను జరుపుకోవడం ప్రత్యేకతను సంతరించుకుంది. పారిస్ 2024 ఒలింపిక్ పథకాలను ఈఫిల్ టవర్ వాస్తవ రూపాన్ని ప్రతిభింబించే విధంగా రూపకల్పన చేశారు. కాగా పారిస్ ఒలింపిక్ క్రీడలు ప్రారంభం కావడానికి

ఒకరోజు ముందే అంటే నిన్న భారత్ శుభారంభం చేసింది. మహిళల విలువిద్య బృందం విభాగంలో భారత జట్టు నాలుగో స్థానంలో నిలిచి క్వార్టర్ ఫైనల్స్ కు అర్హత సాధించింది. ఈ విభాగంలో భారత జట్టు 1983 పాయింట్లు సాధించింది. 2046 పాయింట్లు సాధించిన దక్షిణ కొరియా మొదటి స్థానంలో నిలిచింది. చైనా, మెక్సికోలు వరుసగా .. రెండు, మూడు స్థానాల్లో నిలిచాయి. క్వార్టర్ ఫైనల్స్ లో భారత ఆర్చరీ జట్టు ఫ్రాన్స్ లేదా నెదర్లాండ్స్ జట్లతో తలపడుతుంది. వ్యక్తిగత మహిళల విలువిద్య విభాగంలో భారత ఆర్చర్లు అంకిత 11, భజన్ 22, దీపిక 23 వ ర్యాంకులు సాధించారు. పురుషుల వ్యక్తిగత ఆర్చరీ విభాగంలో మన దేశం నుంచి ధీరజ్ బొమ్మదేవర, తరుణ్ దీప్ రాయ్, ప్రవీణ్ జాదవ్ పతకం కోసం పోటీ పడుతున్నారు. కాగా రేపు జరిగే 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ మిక్స్ డ్ టీమ్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పురుషుల, మహిళల ఈవెంట్‌ల లో భారత్ పతకాల కోసం పోటీ పడుతుంది.

**NSD**

--------------------------

**SHUKLA :: HK MP-I 26.07.2024**

**J&K-ARMY CHIEF**

Army Chief General Upendra Dwivedi visited forward areas along the Line of Control in Kashmir valley yesterday to review the preparedness of the forces involved in counter-infiltration and counter-terror operations. After arriving in Srinagar, General Dwivedi along with Jammu and Kashmir Lt Governor Manoj Sinha, GOC-in-C Northern Command, Chinar Corps Commander, civil dignitaries and all ranks of Chinar Corps paid homage to Naik Dilawar Khan, who laid down his life during an anti-terror operation in Kupwara. The Army Chief later left for Kargil to take part in the silver

jubilee celebrations of Kargil Vijay Diwas being celebrated today.

**SUNIL KOUL/SRINAGAR/MAIL/0754**

**SHUKLA :: HK MP-II 26.07.2024**

**SL-PREZ ELECTIONS**

The Presidential Elections in Sri Lanka will be held on 21st of September. Issuing a Gazette notification, the Election Commission also invited nominations for the polls which will be accepted on 15th of August. Earlier this year, the Elections Commission had Issued a statement that elections will be held between September 17 and October 16. The last Presidential elections in Sri Lanka were held in 2018 when Gotabaya Rajapaksa had emerged victorious winning over five lakh preferential votes. After the economic and political crisis in 2022 which saw Gotabaya resign, the Parliament had elected Ranil Wickremasinghe as the President for the remainder of the term which expires on 17th of November this year.

**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/0816**

**SHUKLA DP-I 26.07.2024**

**RAJNATH**

Defence Minister Rajnath Singh paid rich tributes to the armed forces personnel who fought valiantly in extremely harsh conditions to defend the nation's territory during the Kargil war 25 years ago. On July 26, 1999, the Indian Army announced the successful culmination of Operation Vijay, declaring victory after a nearly three-month-long battle on the icy heights of Kargil in Ladakh. The day is observed as Kargil Vijay Diwas to commemorate India's victory over Pakistan in the war.

**Various Sources/0930**

**SHUKLA DP-I**

**26.07.2024**

**PREZ-KARGIL DIWAS**

President Droupadi Murmu has expressed gratitude and paid tribute to the armed forces on Kargil Vijay Diwas. In a social media post, President

Murmu acknowledged the extraordinary valour of Indian armed forces. She remembered and honoured who made the supreme sacrifice while protecting Mother India on the peaks of Kargil in 1999. The President said that their sacrifice and valour will continue to inspire every citizen.

**<><>PALLAVI/0932**

**SHUKLA DP-I 26.07.2024**

**REV. PM-KARGIL VIJAY DIWAS**

**Prime Minister Narendra Modi visited Kargil War Memorial on the occasion of the 25th Kargil Vijay Diwas today. Mr Modi paid homage to the soldiers who made the supreme sacrifice in the line of duty.** In a social media post, Prime Minister said, it is a very special day for every Indian. He said, it is a day to pay homage to all those who protect the nation.

**Mr. Modi will also commence construction work for the Shinkun La Tunnel Project today. Prime Minister will virtually carry out the first blast of the Shinkun La Tunnel Project.** This project is important to improve connectivity to Leh, especially during bad weather. This 4.1 Kilometer long twin tube tunnel will be constructed at an altitude of around Fifteen thousand 800 feet on the Nimu-Padum-Darcha Road to provide all weather connectivity to Leh. Once completed, it will be the highest tunnel in the world. Shinkun La tunnel will not only ensure swift and efficient movement of our armed forces and equipment but also foster economic and social development in Ladakh.

**TV/CB/SAKLEN/RAHISUDDIEN/0945**

**PKM : PAWAN DP-I 26.07.2024**

**MAHARASHTRA RAIN**

After witnessing incessant spells of rainfall, Mumbai has received a relief as the rainfall and weather in the city are coming back to normalcy today. The day-to-day life in the city is back on track. Hence, today all the schools and colleges in the Brihanmumbai Municipal Corporation area are running as usual. BMC has urged the parents not to trust any rumors about the closure of educational institutes without the official information and to keep in touch with the administrations of schools and colleges.

Meanwhile, rains continue to lash various parts of the state of Maharashtra. Districts including Pune, Ratnagiri, Gadchiroli, Chandrapur, and Latur are witnessing flood-like situations due to heavy spells of rain. Pune and surrounding areas have been largely affected by heavy rainfall, leading to disruptions in traffic on the national highway. In Satara, the Koyna dam area has been experiencing continuous rainfall. The District Collector has ordered the closure of all the tourist places in Mahabaleshwar. The Warna and Koyna rivers in Sangli have entered farmlands, disturbing day-to-day lives. Plain areas in Kolhapur city are witnessing a rise in water level due to the increased water in the Panchganga river. Jagbudi river in Ratnagiri continues to flow above the danger mark. In Nandurbar, incessant rains have affected railway service on the Surat-Bhusawal route.

<><><>

**JEEVAN BHAWASAR, ANKITA APTE/MUMBAI/1050 HRS**

**PKM : KAMINI DP-I 26.07.2024**

**PAR-DEMO-BJP**

BJP MPs from Karnataka today protested in the Parliament Complex and demanded the resignation of Karnataka Chief Minister over the Mysuru Urban Development Authority (MUDA) alleged scam. Union Consumer Affairs, Food and Public Distribution Minister, Pralhad Joshi today demanded the resignation of Karnataka Chief Minister Siddaramaiah on alleged MUDA scam.

Mr Joshi was talking to the media outside Parliament House. He alleged that the Chief Minister is directly involved in the scam and the matter should be handed over to the CBI.

**(BYTE-Pralhad Joshi)**

the **PARLIAMENT TEAM / 1143 HRS**

**PKM DP-I**

**26.07.2024**

**ASHWINI VAISHNAW - KARGIL DIWAS**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw today paid tribute to the martyrs on the occasion of Kargil Diwas. Talking to media in New Delhi, Mr Vaishnaw said, under the leadership of Prime Minister Narendra Modi, India is becoming self-reliant in the defence sector. He said, in the last ten years, 70 per cent of defence equipment has been produced in India. He said, the country is exporting the defense equipments to 80 countries and it has exported defense worth about 25 thousand crore rupees.

(**Byte - Ashwini Vaishnaw)**

The Minister alleged that during the Congress period, the situation was such that roads were not built on the border areas, whereas today roads have been built in more than six thousand 800 kilometers of border areas.

**<><>DIPENDRA/1145**